# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 35 పేజీలు - 6 ఆదివారం 29 డిసెంబర్ 2024


## ఫార్ములా- ఈ కేసులో నిందలే తప్ప.. నిజాలు లేవు : కేటీఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28:ఫార్ములా ఈ- కార్ రేసు కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం తనపై చేస్తున్నది ఉద్దేశపూర్వక, నిరాధారమైన నిందారోపణలే తప్ప నిజాలు ఎంత మాత్రం లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. సర్కార్ మోపిన అబద్ధాలను తాను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై ఆయన కౌంటర్ దాఖలు దాఖలు చేశారు. ఆ కౌంటర్‌లో అనేక విషయాలను వెల్లడించారు.





## బడుగుల గళం పీజేఆర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28: పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూల మాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్య ల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.



- నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
- ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర



# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 28 : ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వివరాలు 2లో

## మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

- 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28: దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ఌరత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్దాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్రం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్ రావు పిలుపు
- మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28: యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెటర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు వివరాలు 2లో

## సంక్రాంతి నుంచి రైతు భరోసా

- సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28: సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వివరాలు 2లో

## కొత్త ఏడాదిలో మరింత దూకుడు

- ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం
- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి




## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

- రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం




## ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

- తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం
- అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్



# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

# నాన్నకు ప్రేమతో..

● హిమాన్షు పాటకు కెటిఆర్ ఫిదా



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు.. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలై లోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తి కరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.

# దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

● రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.



# 31న దావత్‌లు బంద్ చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పాలని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సంక్రాంతి నుంచి రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైంది వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

● తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం

● అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28:** దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ÷నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జ యంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనో రంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు

● ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

● చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం

● అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు

● హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్28:** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు. డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఎ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది.1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు. '27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేం దుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

## కాలనీ సమస్యల పైన ఎమ్మెల్యే నాగరాజుకు వినతి పత్రం



**తొలి అక్షరం/హనుమకొండ,డిసెంబర్ 28:** వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు కు రెండో డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం, జి.వి. ఎస్.ఆర్. కాలనీకి సంబంధించిన సమస్యల పైన, అభివృద్ధి పనుల పైన ఎమ్మెల్యే నాగరాజు, కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కాలనీ సంబంధించిన అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజ్, కరెంటు స్తంభాలు, గురించి కాలనీవాసులు కలిశారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు, పలు అభివృద్ధి పనులకు సానుకూలంగా కార్యచరణ దిశనిర్దేశం చేపడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా నియోజకవర్గం అభివృద్ధికి ఎప్పుడూ నా సహాయ సహకారాలు కచ్చితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. కాలనీవాసులు లింగాల జనార్ధన్, కరుణాకర్, కుక్కముడి వంశీ ,కుక్కల రాజు,గోపి, మల్లయ్య, యాకయ్య తిరుపతి, సురేష్, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి..



**తొలి అక్షరం/టేకుమట్ల, డిసెంబర్ 28:** యువత స్వశక్తితో ఎదగాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పంగిడిపల్లిలోని పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తిరుగుప్రయాణంలో టేకుమట్ల మండల కేంద్రంలోని కృప టీ స్టాల్ ను సందర్శించి స్థానిక నాయకులతో కలిసి టీ తాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేయాలని, చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, టీ స్టాల్ నిర్వహిస్తున్న ఎరవెల్లి మహేందర్ ను ఆయన అభినందించారు.

## మహబూబాబాద్ కోర్టు ఎ.జి.పిగా టి.సునీత నియామకం



**తొలి అక్షరం/బయ్యారం డిసెంబర్ 28:** మహబూబాబాద్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా గార్ల మండలం గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల సునీత నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన న్యాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.సునీత లాయర్ గా మహబూబాబాద్ కోర్టులో సుమారు పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు.ఒక మహిళ ఏజీపీగా నియామకం కావడం,అందులో గార్ల మండలానికి చెందిన లాయర్ సునీత ఎన్నిక కావడం తో గార్ల, బయ్యారం మండలాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు.

## సంకటి మల్లయ్యను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**తొలి అక్షరం/వెల్గటూర్, డిసెంబర్ 28:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన సంకటి మల్లయ్య 20 గొర్రెలను ఇటీవల కుక్కల దాడిలో చనిపోగా వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం పరామర్శించారు. కుక్కల దాడి వివరాలు మరియు నష్టం ఎంత జరిగినదని కుటుంబ సభ్యులను మరలైను అడిగి తెలుసుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



## దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది

- మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ వాణీదేవి,పీవీ ప్రభాకర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్28:** దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని మాజీ ప్రధాని దివంగత పివి నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ వాణీదేవి, కుమారుడు పీవీ ప్రభాకర్ రావు విచారం వ్యక్తం చేశారు.న్యూఢిల్లీలో మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మాజీ ప్రధాని దివంగత పివి నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ వాణీదేవి, కుమారుడు పీవీ ప్రభాకర్ రావు సంతాపాన్ని తెలియజేశారు.వారు డాక్టర్ మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ....దేశానికి మన్మోహన్ సింగ్ అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు.ఆయన మరణం ఎంతో బాధాకరమని వారు పేర్కొన్నారు.

## ముందస్తు చర్యలతో వరంగల్ కమిషనరేట్‌లో నేరాల అదుపు: సిపి వరంగల్...



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్28:** నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ మీడియా సమావేశంలో తెలియజేసారు సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని శనివారం కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...వరంగల్ కమిషనరేట్ పోలీసులు ముందస్తు ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. .ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు కాబడ్డాయని. అదే విధంగా గత సంవత్సరణ గణాంకాల అధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తినేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయినాయి. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయినాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని. సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోబడిరదని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు కాబడ్డారు. నేరాలకు సంబంధించి పోలీసులు నైపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయి. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భత్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గోన్నారు.

## క్రీడాకారులకు గుర్తింపు కోసం సీఎం కప్ క్రీడలకు దోహదపడుతాయి

- ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు,నాయిని రాజేందర్ రెడ్డి
- సీఎం కప్ క్రీడలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే లు, మేయర్,జిల్లా కలెక్టర్





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్28:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్-2024 లో భాగంగా హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియం నందు జరుగుతున్న బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలను హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య, స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించి కాసేపు క్రీడాకారులతో కలిసి హ్యాండ్ బాల్ ఆడి వారిలో జోష్ నింపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుహ్యాండ్ బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడాను వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు వారు మాట్లాడుతూ... పట్టణ,గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం, ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్,జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాటల సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), డిసెంబర్28:** పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యలయంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పట్ల గాయకులు పారానంది రమేష్,గద్దర్,సంబన్న నేతృత్వంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మాజీ కార్పొరేటర్ అబూబాకర్ ల నిర్మించిన అభివృద్ధి పాట సీడీ ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు,సీనియర్ నాయకులు బర్ల యాకుబ్,గాజుల గోవర్ధన్,ఎంవి రాజు,దేవేందర్,రాజమౌళి, కళాకారులూ తదితరులు పాల్గొన్నారు.

## గురుద్వారా కమిటీ సర్దార్ హరిసింగ్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి పాదయాత్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్28:** సిక్కుమత పదవ గురువు గురు గోవింద్ సింగ్ మహారాజ్ కుమారులు హిందూ ధర్మ పరిరక్షణలో ప్రాణ త్యాగాలు చేసిన సందర్భంగా హనుమకొండ అలంకార్ గురుద్వార్ నుంచి చౌరస్తా వరకు కలిగి ధర్ గురుద్వారా కమిటీ సర్దార్ హరిసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రద్ధాంజలి పాదయాత్ర ర్యాలీలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సిక్కుమత సాంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,సిక్కుమత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీడిన త్రీ సూసైడ్స్ మిస్టరీ



**తొలి అక్షరం/కామారెడ్డి:** కామా రెడ్డి జిల్లాలో కలకలం సృష్టించిన భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్, బీబీ పేట కానిస్టేబుల్ శ్రుతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మృతి ఘటన ఎట్టకేలకు మిస్టరీ వీడింది.అడ్లూర్ యల్లారెడ్డి చెరువులో మునిగి ముగ్గురు మృతి చెందినట్లు ప్రాథమిక పోస్టుమార్టం నివేదికలు వెల్లడిస్తున్నాయి. నీటిలో ఊపిరాడక మృతి చెందినట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురి మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవని నివేదికలు వెల్లడించినట్లు సమాచారం. మొదటగా ఆత్మహత్య చేసుకోవడానికి శృతి చెరువులో దూకింది. శృతి తర్వాత దూకిన నిఖిల్,ఈత రాకపోవడంతో నిఖిల్ గల్లంతు. శృతి కాపాడమని అడగడంతో ఎస్సై సాయి కుమార్ చెరువులోకి దూకాడు. చెరువు పెద్దది కావడంతో సాయి కుమార్ నీట మునిగారు. ముగ్గురికి ఈత రాకపోవడంతో ఊపిరి ఆడక ముగ్గురు మృతి. కానిస్టేబుల్ శృతిని కాపాడే ప్రయత్నంలో ఎస్సై సాయికుమార్ ఆపరేటర్ నిఖిల్ ఇద్దరు చెరువులోకి దూకినట్లు పోలీసులు గుర్తించారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్ నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వరకు రహదారి పొడవునా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరించారు. 25వ తేదీ బుధవారంమధ్యాహ్నం 1.26 గంటలకు ముగ్గురి సెల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ అయినట్లు నిర్ధారణ అయింది. ముగ్గురూ ఒకేసారి నీటిలో మునిగిపోయి ఉంటారని భావిస్తున్నారు.

# నెక్కొండలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 140వ, ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి కేక్ కట్ చేసి, మాట్లాడుతూ స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.స్వతంత్ర ఉద్యమంలో ప్రత్యేక గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, ఓబిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్,రామాలయ కమిటీ డైరెక్టర్ కొత్తకొండ గణేశ్, సంఘని వెంకన్న వద్దే సంతోష్, వద్దే సూర్యనారాయణ,వనం ఏకాంతం, మైనార్టీ నాయకులు ఎండి అఫ్జల్ ,ఎండి హమీద్, ఎండి అమీర్, ఈదునూరి ప్రభాకర్, దానబోయిన వీరస్వామి, చోప్పరి మధు తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లేరావు చిన్న సమ్మయ్య మృతదేహానికి నివాళులర్పించిన రంజిత్ రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మాజీ నెక్కొండ జెడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ కవిత– అశోక్ ని పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డినెక్కొండ మాజీ జెడ్పిటిసి భక్కికవిత తండ్రి ఉల్లేరావు చిన్న సమ్మయ్య (గ్రామం చలపర్తి) ఆరోగ్యంతో మరణించగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆయనతో పాటు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,కొల్లి వెంకటసుబ్బారెడ్డి,ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెర పోయిన రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్,ఎండి అన్వర్,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్,ఆవుల శ్రీనివాస్, జన్ను రవి, బర్ల వీరభద్రం,రమేష్ సార్ లావుడ్య రమేష్, కప్పల నరేష్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే కీలకం...





- డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలాజీ నాయక్..
- ఘనంగా కాంగ్రెస్ పార్టీ 140వ అవిర్భావ దినోత్సవ వేడుకలు...

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 28:**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలోనే దేశం,రాష్ట్రం విశేష అభివృద్ధి సాధించడంలో కీలకంగా మారిందని డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ అన్నారు. శని వారం నెల్లికుదురు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 140వ అవిర్భవ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుగులోత్ బాలాజీ నాయక్ మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హ యాంలోనే దేశంలో,రాష్ట్రంలో విశేష అభివృద్ధి జరిగిందన్నారు. 1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని ఆ రోజుల్లో బ్రిటీష్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ,ప్రభుత్వ విధానాలను ప్రజాదృష్టికి తీసుకెళ్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగేదని తదనంతరం స్వాత్రంత్ర్యం రావడం ఆ తర్వాత రాజకీయ పార్టీగా ఆవిర్భవించడం జరిగిందినీ స్వాతంత్ర్యం సాధించిన పార్టీగా అధికారంలోకి రావడం ఇలా సుదీర్ఘకాలం భారత దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ కుల మత ప్రాంతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ భారతదేశం అభివృద్ధి చేసిందని అన్నారు.నేడుతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలందరూ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన పేదవాడికి అందలానే గొప్ప సంకల్పంతో ప్రభుత్వ నడుస్తుందని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏ ఎంసి డైరెక్టర్లు భాస్కర్ నాయక్, తూళ్ల నరేందర్, నెల్లికుదురు టౌన్ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య,మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్,నాయకులు గంకిడి ఎల్లా రెడ్డి,యాలాద్రి, గొట్టిముక్కుల నరేందర్, మంగీలాల్, నరేష్, ఆకుల నాగయ్య, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా ముద్రబోయిన శ్రీకాంత్



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన ముద్రబోయిన శ్రీకాంత్ ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ తెలిపారు.ఈ మేరకు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి శ్రీకాంత్ కి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ,కొల్లి వెంకట సుబ్బారెడ్డి, గుండుపల్లి ప్రభాకర్ రావు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,వెంకటేశ్వర్లు,ఎండి అన్వర్, బత్తుల సుబ్బారెడ్డి, రామరపు రాము, వనం ఏకాంతం, హమీద్ ఎండి పాషా, పెండ్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా "తాటిపాముల సునీత"



**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్)డిసెంబర్ 28:** మహబూబాబాద్ కోర్టు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏ జి బి) గా తాటిపాముల సునీత ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన తాటిపాముల సునీత గత పదిసంవత్సరాలుగా లాయర్ గా మహబూబాబాద్ కోర్టు నందు పనిచేస్తున్నారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలో మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జిస్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తాటిపాముల సునీత ను ప్రభుత్వం నియమించడంతో శుక్రవారం ఆమె విధుల్లో చేరారు. గత పదిసంవత్సరాలుగా అనేకమంది నిరుపేదలకు ఎన్నో విధాల ఆదరిస్తూ తన వంతు సహాయంగా ఉచితంగా అనేక కేసులను పరిష్కరించారు. రాబోవు కాలంలో తన వంతు బాధ్యతగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తన వంతు బాధ్యతగా సేవ చేయడమే తన కర్తవ్యం అంటు ఈ సందర్భంగా తెలిపారు.

## నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న జేపస్సి



**తొలిఅక్షరం/మంథని:** శనివారం రోజున గాజులపల్లె అడ్డ జేఏసీ కార్యవర్గ సభ్యులు కుంట కుమార్ కూతురు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంథని మండల అటో జేఏస్సి యూనియన్‌నాయకులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నియామకం



**తొలిఅక్షరం/మంథని:** మంథని సీనియర్, జూనియర్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా న్యాయవాది శ్రీ బొట్ల ఆంజనేయులును నియమించినట్లు తెలంగాణ లా సెక్రటరీ గవర్నమెంట్ లీగల్ లెజిస్లేటివ్ అఫైర్స్ జస్టిస్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ నియామక ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ నుంచి వెలువడ్డాయి. ఈ సందర్భంగా న్యాయవాది ఆంజనేయులు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, తోటి న్యాయవాదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏసీబీ దాడి



**తొలిఅక్షరం/దమ్ముపేట:** శనివారం రోజున దమ్మపేటలో నిర్వహించిన ఏసీబీ దాడిలో 50వేల లంచం తీసుకుంటూ మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నంను రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకోవడం జరిగింది. ఈ రెస్క్యూలో ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకోవడం జరిగింది.

## ఆగివున్న లారీని ఢీకొన్న బైక్

### - ఇద్దరు యువకుల దుర్మరణం

**తొలిఅక్షరం/పెద్దపల్లి,డిసెంబర్28:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని బంజేరుపల్లి తండా దగ్గర శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రిపేర్ కారణంగా రోడ్డు మధ్యలో ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులను బంజరు ప్లలె గ్రామానికి చెందిన రాజశేఖర్ (28), బానోత్ సంతోష్(26) గా గుర్తించారు పోలీసులు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తోన్నట్లు పోలీసులు తెలిపారు.

## నిరాశ్శియురాలికి అండగా నిలిచిన దేవాపూర్ యువత

### - అన్నదాత సుఖీభవ అంటున్న గిరిజన గ్రామస్తులు

**తొలిఅక్షరం/మంచిర్యాల జిల్లా, డిసెంబర్ 28:** మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, దేవపూర్ గ్రామపంచాయతీలోని అచ్యుతరావు గూడెంలో గురువారం రాత్రి ఆ గూడెం లోనే రతన్ టాటా జన్మదిన వేడుకలను గిరిజనులు జరుపుకుంటున్న గా తిలకించేందుకు వెళ్లిన సత్యవతి ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన విషయం అందరికీ విధితమే. సత్యవతికి అండగా నిలిచేందుకు నిరాశరీరాలైన ఆమెకు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ వారి తరుపున 26 కేజీల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారుసీనియర్ బిజినెస్ అసోసియేషన్ పిల్లి రవీందర్ మరియు బిజినెస్ అసోసియేట్ దండవేణి చందు, బింగి శ్రీనివాస్, ఎస్ ఎల్ మూర్తి, తొగరి శ్రీనివాస్, మేడపట్ల భరత్, గోమాస దేవాజి,రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఒక నిరుపేద రాలికి ఆర్థిక సహాయం అందజేసిన వారందరికీ అన్నదాత సుఖీభవ అంటూ గ్రామ గిరిజన పెద్దలు దీవెనలు అందించారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిర్లక్ష్యం...

- జల్లి గ్రామంలో కొనసాగని సర్వే
- ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్



**తొలి అక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్ 28:** మండలం కేంద్రంలో ని ఇంద్రమ్మ కమిటీల సభ్యులు వంగ పండ్ల చిన్న రాజు మాట్లాడు తూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరు పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది.తొలి సంవత్సరంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లను కేటాయించారు.మొత్తంగా 4.5 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున నిధులను విడుదల చేస్తారు.ఈ నిధులను నాలుగు ధపాలుగా జమ చేస్తారు. ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్‌ను ఏర్పాటు చేశారు.ఒక సర్వేయర్ రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలని టార్గెట్‌గాపెట్టారు.కానీ చెన్నారావుపేట మండలంలో జల్లి గ్రామంలో సర్కార్ లక్ష్యానికి అనుగుణంగా మండల అధికారులు సర్వే పనులను నిర్లక్ష్యం చేస్తూ గ్రామ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు అని తెలియజేశాడు కాబట్టి అధికారులు ఇకనైనా సత్వరమే స్పందించి యాప్ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయవలసిందిగా కలెక్టర్ చెన్నారావుపేట మండల అధికారులను వెంటనే ఆదేశించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్ కోరుతున్నారు.


# పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది: జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్..



**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్) డిసెంబర్ 28:** పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ఆన్నారు.పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ని మర్యాదపూర్వకపుగా కలసిన సందర్భంగా ,వరంగల్ కమీషనరేట్ లో విధులు నిర్వహిస్తు పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ సి హెచ్,రామ రాజేష్, ఏ అశోక్ జె రవీందర్, పి.సోమేశ్వర్, ఎం.సురేష్,ఎండీ రౌప్పాషా, ఎస్,సదయ్య, బి.అశోక్, ఎం.ప్రవీణ్ కుమార్, పి నర్సయ్య జి.దామోదర్,పాదోన్నతిపొంది శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కేకన్ వారిని అభినందించారు.ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సర్వీస్ లో మరిన్ని పదోన్నతులు పొందుతూ జిల్లాకు వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# సూరిపల్లి సొసైటీలో రైతులను పట్టించుకునే నాధుడే లేడా?

- రైతులను నిండా ముంచుతున్న సొసైటీ ఎవరు పట్టించుకోరా?.



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంకేంద్రంలోని సూరిపల్లి సొసైటీలో సొసైటీ చైర్మన్ గంటా దామోదర్ రెడ్డి కి ఎన్నిసార్లు విన్నవించుకున్న, పట్టించుకునే పరిస్థితి లేదని, రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్కన వర్షాలు ఒక పక్కన పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడిన రైతుకు ప్రభుత్వం బోనస్ 500 రూపాయల ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేసి రైతులకు మేలు చేయాలనే సదుద్దేశంతో క్వింటాల్కు బోనస్ రూపంలో 500 ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే, మధ్య దళారీలు మాత్రం రైతుల పాలిట శాపంగా మారడం జరుగుతుంది. ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా సొసైటీలో అమ్ముకోవాలని ఎలాంటి అక్రమాలు జరగకుండా చూస్తామని చెప్పిన నేపథ్యంలో రైతులు ప్రభుత్వం మాటలు నమ్మి, సొసైటీలో నెల రోజులు వానలకు, చలికి వణుకుతూ ఒక పూట తిని తినక ప్రతిరోజు వేసి చూస్తున్న రైతులకు సొసైటీలో కొంతమంది అక్రమార్కులు రైతుల వద్ద అడ్డగోలుగా దోచుకుంటున్నారని, ఒక బస్తా 40 కేజలకు గాను బస్తా వెయిట్ తో కలిపి 41 కేజీల వేటు పెట్టాలి. కానీ ఇక్కడ 43 కేజీలు వేటు వేస్తున్నారు. కింటాకు 6 కేజీల చొప్పున రైతుల వద్ద దోచుకుంటున్నారు. ఈ విషయాన్ని బూరుగు సూరయ్య రైతు 130 బస్తాలు సొసైటీకి విక్రయించారు. ఈ మోసం ఏందని అడిగినప్పటికీ సమాధానం చెప్పే పరిస్థితి లేదని గంతే ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకోమని, బెదిరిస్తున్నారని రైతులు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. మంగ రాజాలు 80 బస్తాలు సొసైటీకి విక్రయించారు. ఎవరు అడిగిన పట్టించుకునే పరిస్థితి లేదని రైతులు వేదన చెందుతున్నారు. సొసైటీ వైస్ చైర్మన్ బూరుగు విజయ ఎన్నిసార్లు చైర్మన్ కు సీఈఓ కు చెప్పినప్పటికీ ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదని వైస్ చైర్మన్ వెల్లడించారు. ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆరుగాల కష్టం చేసిన రైతును మోసం చేసేటువంటి మధ్య దళారులను తొలగించకపోతే ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.


# మహిళపై దాడి చేసిన భూక్య దేవదాసుపై చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..



**తొలిఅక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్ 28:**చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామ పరిధిలోని రాంసింగ్ తండాకు చెందిన భూక్య సాంబి నల్లబెల్లి మండలం రామన్ తండాలో తమ తోటి కోడలు యకమ్మ తల్లి మరణించడం జరిగింది.ఆ అంత్యక్రియలకు వెళ్లి వస్తున్న తను అక్కల్ చెడ గ్రామంలో ముత్యం యాకయ్య కిరాణంలో కూల్ డ్రింక్ తాగుతూ దుకాణం ముందు ఉన్న భూక్య దేవదాస్ సదరు మహిళలు చూసి అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ దుర్భాషలాడినాడు.ఆ విషయంలో షాపు యజమాని యాకయ్య కలుగజేసుకొని మందలిచ్చినప్పటికీ వినకుండా చెరువు కట్టపై ఒంటరిగా వెళుతున్న తనను దుర్గమ్మ గుడి వరకు వెంబడించి బండిని తను వెళ్లకుండా అడ్డం పెట్టి మరల బూతులు తిడుతూ నిన్ను చంపుతా ఎవడు అడ్డం వస్తాడో చూస్తా అంటూ తనపై దాడికి పాల్పడడం జరిగింది అని.అంతలో అటువైపుగా వస్తున్న వాహనదారులను గమనించి పరారైనాడు. ఈ విషయాన్ని తన కుమారునికి ఫోన్ చేసి పిలిపించుకొని తనపై దాడి చేసిన భూక్య దేవదాసు పై చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధిత మహిళ భూక్య సాంబి తెలియజేశారు.

# పీహెచ్‌సి తనిఖీ చేసిన" డి ఎం అండ్ హెచ్ ఓ"

- ప్రతి రికార్డును పక్కగా మెయింటైన్ చేయాలి..




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 28:** నెల్లికుదురు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మురళీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శని వారం ఆరోగ్య కేంద్రం లోపనిచేస్తున్న సిబ్బంది హాజరు పట్టిక,ఒపి, ఐపి రిజిస్టర్ ను పరిశిలించారు.వైద్య సేవలు ఆరా తీసి వారికి అందించడానికి కావాల్సిన మందులు అందుబాటులో ఉన్నాయ,లేదా వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయ లేదా వైద్యులను అడిగి తెలుసు కున్నారు.ప్రభుత్వం అమలుపరిచే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకు రావడం చూలో ప్రాథమిక ఆర్యోగ కేంద్రాలు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శారద అస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇండ్లు లేని పేదలకు ఇవ్వాలి...

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముని్సపాలిటీ ఫ్లార్ లీడర్ సూర్నపు సోమయ్య...

**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్) డిసెంబర్ 28:** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం మహబూ బాబాద్ పట్టణం లోని వేల్పుల సత్యం నగర్ ఏరియాలో సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపాలిటీ ఫ్లార్ లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం లోని మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ , ఎమ్మెల్సీలతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మంగా 36వార్డులకు సంబంధించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగామహబూబాబాద్ పట్టణంలో అప్పటి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆదేశాలమేరకు పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలు మీ సేవలో 6వేల మంది నీరు పేదలు ఆన్లైన్ చేసుకున్నారు. కానీ 200వందల మందికి మాత్రమే నిమిత్తం మాత్రంగా పూర్తి చేసి ఇవ్వడం జరిగాందని మిగితా సుమారు 150 మందికి ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సింది ఉంది కానీ అప్పటి అధికారులు అధికారపార్టీ నాయకులు సంబంధించిన కాంట్రాక్టు నిర్లక్ష్య ధోరణి వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రథమ దశలోనే వదిలేయడంతో సగంలో అడిపోయి సికులు రాడ్లు ఇండ్ల స్లాబులు సిదిలా వ్యవస్థ లో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని,దీనితో కుక్కలకు పందులకు విష పురుగులకు, అపరిచిత వ్యక్తులు గంజాయి మందు గుట్కా మందుబాబులకు అడ్డాగా మారుతోందానీ అసాంఘిక కార్యకాలపాలకు నివాసంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇప్పటికైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. నిర్మానుస్యంగా నిలిచిన్న డబుల్ బెడ్ రూమ్ ను పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోని త్వరగా నిర్మాణం పూర్తి చేసి ఇండ్లులేని నీరు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వాలు మారిన ప్రజల స్థితి గతులు మారడం లేదని ఇచ్చిన హామీలు అమలు చేయడం లో విఫలం ఔతున్నారని నిరు పేదలకు అందకుండా నిర్మానుష్యంగా నిలిచిన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇండ్లు లేని నీరు పేదలకు పంపిణి చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నీరు పేదలతో భారీ ఎత్తున ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి సిపిఎం పార్టీ టూ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజుపార్టీ నాయకులు మేకల వీరేష్ బానోతు బాబు భూక్యా శ్రీను పద్మ ఐలయ్య ఎస్కె మకరంజాన్ బేగం, బానోతు సుమన్ ప్రకాష్ కాలనీ వాసులు తదితరులు పాల్గున్నారు.



# ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



**తొలి అక్షరం/ధర్మారం:**శుక్రవారం రోజున మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో కమ్మర్ ఖాన్ పేట గ్రామ నివాసుడు అయినా గుజ్జేటి నరేష్ 32 సంవత్సరాలు అను వ్యక్తి ఆర్థిక సమస్యలతో మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలోని రేకుల షెడ్డులో ఇనుప పైపుకి త్రాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు తండ్రి అయిన లచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ లక్ష్మణ్,ఎస్ఐ,ధర్మారం పీఎస్ మృతునికి ఒక కొడుకు పది సంవత్సరాలు,ఒక కూతురు ఎనిమిది సంవత్సరాలు సంతానం కలరు.

# రైమ్స్ ఫెస్ట్ అలరించిన విద్యార్థులు...




**తొలి అక్షరం/పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో రైమ్స్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రోజూ పుస్తకాలతో కుస్తీ పట్టి, చదివి చదివి అలిసిపోయిన మీ, మా చిన్నారుల మానసిక ఆనందం కోసం ఈ రోజు మా పాఠశాల ఆవరణలో రైమ్స్ ఫెస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్థాయిలో రైమ్స్ నేర్పడం వలన పిల్లలలో జ్ఞాపక శక్తి, విషయ గ్రహణ శక్తి, హావభావాలు, వివిధ పదాలు, వాటిని పలికే విధానం, సభ్యత - సంస్కారం, పెద్దలతో ప్రవర్తించే విధానం తదితర అంశాలు సులభంగా నేర్చుకునే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, పోషకులు పాల్గొన్నారు.


# ఖనిలో వివాహిత ఆత్మహత్య



**తొలి అక్షరం/గోదావరిఖని: డిసెంబర్ 28:** ప్రేమించి ..అనుమానించటంతో పాటు అదనంగా ?5 లక్షలు కావాలని భర్త వేధించటంతో వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన శనివారం తెల్లవారుజామున ఖని లో జరిగింది. గోదావరిఖని భాపూజీ నగర్‌కు చెందిన కాకనాడ కుమారస్వామి సెప్టెంబర్ 10 ,2024 న అదే కాలనీ కి చెందిన మాడుగుల లలిత (18) ను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. నిత్యం భార్య మమత ను కుమారస్వామి మట్టెలు, పుస్తెలతాడు తో పాటు అదనంగా ?5 లక్షలు కట్నం కావాలని వేధించేవాడు. ఈ నెల 27న రాత్రి మమత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. శారీరక , మానసిక వేధింపులతో మమత మృతికి కారణమైన కుమారస్వామి పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మృతురాలి తల్లి మాడుగుల శారద పిర్యాదు మేరకు 80 బి ఎన్ ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి ఏసిపి మడత రమేశ్, సిఐ ఇంద్రసేనా రెడ్డి ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తున్నామని వన్ టౌన్ ఎస్సై భూమేష్ తెలిపారు.

# భారత్ భూషణ్ అవార్డుకు ఎంపికైన ఈదునూరి శంకర్

**తొలి అక్షరం/గోదావరిఖని: డిసెంబర్ 28:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత్ భూషణ్ అవార్డు కు గోదావరిఖని కి చెందిన సామాజికవేత్త, పలు సేవా సంఘాల నిర్వాహకులు ఈదునూరి శంకర్ ఎంపికైనట్లు శనివారం గ్లోబల్ ఫౌండేషన్ డాక్టర్ మనీష్ గవాయి, ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రియాంక సాతే తెలిపారు. జనవరి 3న క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా న్యూఢిల్లీ లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ముఖ్య అతిధులు కేంద్ర మంత్రి రాందాస్ హత్వాలే, నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా,నేషనల్ ఉమెన్ కమిషన్ చైర్మన్ విజయ కె రహత్కర్ లు అవార్డు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. గత కొంతకాలంగా సామాజిక సేవలు, దళిత చైతన్య కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న శంకర్ కు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# లంబాడి హక్కుల పోరాట సమితి నందిగామ మండల యూత్ యువజన అధ్యక్షునిగా పాండు నాయక్ నాయక్

- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామావత్ ప్రవీణ్



**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్28:** లంబాడి హక్కుల పోరాట సమితి నందిగామ మండల్ యూత్ యువజన అధ్యక్షులు గా పాత్లావత్ పాండు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామావత్ ప్రవీణ్ ను నియమించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ మరియు తాలూకా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్. నా పైన నమ్మకం తో నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను నిత్యం లంబాడిలా జాతికి శ్రమిస్తానని నూతనంగా యువజన అధ్యక్షునిగా నియమితులైన పాండు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యత ఇచ్చిన LHPS రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు

- జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలి
- ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాంపాంగు యశ్వంత్



**తొలి అక్షరం/మరిపెడ,డిసెంబర్ 28:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి రాంపురం యశ్వంత్ మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా నష్టపోతున్న మాదిగలకు, మాదిగ ఉపాకులాలకు ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చెయ్యాలని తెలంగాణ ప్రభుత్వం నీ డిమాండ్ చేస్తున్నాం అన్నారు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోని ఎస్సీ వర్గీకరణ బిల్ పాస్ చెయ్యాలని కోరుతున్నాం అన్నారు జనవరి 27 న జరగబోయే "కోటి గొంతులు –లక్ష డప్పులు "కార్యక్రమాన్నికి మంద క్రిష్ణ పిలుపు మేరకు మాదిగలు అందరూ ఒకే తాటిపై ఉండి భారీ సంఖ్యలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించేలా సభకు తరలిరావాలి అని రాష్ట్రంలో ఉన్న మాదిగలకి పిలుపునిస్తూ అందరూ పాల్గొనగలరని కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమం లో వడ్లకొండ బాబు వడ్లకొండ వెంకన్న, రాంపొంగు భిక్షమ్, రాంపొంగు బాలరాజు, వల్లవుల కొమరమళ్ళు యాదవ్, వడ్లకొండ గౌతమ్, వడ్లకొండ రవీందర్, మందుల నాగేష్, గంట ఉమీన్, వడ్లకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# మండల రిపోర్టర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ రాజులపాటి మురళి–శృతి దంపతుల కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన.నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నెక్కొండ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజహరికిషన్ నాయక్,అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, నెక్కొండ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,నెక్కొండ సొసైటీ వైస్ చైర్మన్ మెండే వెంకన్న,సోషల్ మీడియా ఇన్చార్జ్ మాతంగి రాజు, కర్ర బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్ పాష, మాజీ సర్పంచ్ బాదావత్ రవి,బక్కి కుమారస్వామి, కీర్తి నిత్యానందం,బొడ్డుగొండ కుమార్, మరియు గ్రామ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఆహ్వానం

- జనవరి 10న ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం
- అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపు



**తొలి అక్షరం/బాలానగర్, డిసెంబర్28:** జనవరి 10న బాలానగర్ మండలం గౌతపూర్ గ్రామంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సభ్యులు, ఆధ్యాత్మిక జ్ఞాని శ్రీశ్రీ శ్రీ హరి బాలనందదాసు, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులను ఆహ్వానించారు. ప్రతి ఏట నిర్వహించే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో దైవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు మరియు ఆరాధనలు, సహస్ర ఫల వ్రత పుష్ప కళాభిషేకం, లక్ష్మీ నరసింహ స్వామి సహస్రనామ జప యజ్ఞం,స్వామి యొక్క పవిత్ర నామస్మరణతో భక్తులకు ఆధ్యాత్మిక శాంతి,భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం కోసం విశిష్ట కార్యక్రమలు , భక్తి గీతాలతో మంత్రముగ్ధమైన వాతావరణం వంటి విశిష్ట సేవలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా అన్నదాన సేవ కార్యక్రమం ద్వారా భక్తులంతా కృపారసానందం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులందరికీ పిలుపునిస్తూ, ఈ పవిత్ర సందర్భంలో పెద్ద ఎత్తున పాల్గొని దైవానుగ్రహం పొందాలని ఆకాంక్షించారు.

# 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్

- ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటాను అంటున్న కాంగ్రెస్ యువ నాయకులు



**తొలి అక్షరం/ఫరూక్ నగర్ ,డిసెంబర్28:** రంగారెడ్డి జిల్లా,ఫరూక్ నగర్ మండలం,రాయికల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన వడ్ల జయమ్మ కుటుంబ సభ్యులు వడ్ల పద్మయ్య మరియు వడ్ల వెంకటయ్యలను కలిసి వారిని పరామర్శించి, వారికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం చేసిన రాయికల్ కుమ్మరి శ్రీనివాస్.. జయమ్మ మరణించడం వారి కుటుంబానికి తీరని లోటు అని, అంత ఆరోగ్యంగా అందరితో కలుపుగోలుగా ఉండే ఆమె సడెన్ గా మరణించడం రాయికల్ గ్రామంలో అందరినీ ఆశ్చర్యానికి లోనుచేసింది. తన గ్రామంలో ఎవరికి ఏమైనా నేనున్నాను అని భరోసా ఇస్తున్నాను అని ఆయన అన్నారు. జనన మరణాలు ఎవరి చేతుల్లో ఉండవని, సర్వం భగవంతుడి నిర్ణయం అని ఆయన అన్నారు...ఈ కార్యక్రమంలో రోహిత్ యాదవ్, సందీప్, వంశి, భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు రాయికల్ దామోదర్ రెడ్డి 8వ వర్ధంతికి ఘన నివాళులు

- ఘన నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు, రెడ్డి సేవా సమితి సభ్యులు



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 28:** షాద్ నగర్ పట్టణ పంచాయతీ మాజీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రాయికల్ దామోదర్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా నిన్న రాయికల్ గ్రామంలోని ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాయికల్ దామోదర్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని పురస్కరించుకొని షాద్నగర్ పట్టణ మరియు నియోజకవర్గ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు కొప్పుల మదన్ మోహన్ రెడ్డి తో పాటు అసోసియేషన్ అధ్యక్షులు చెంది మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండుబావి శ్రీనివాసరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్డి సేవా సమితి ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేసి ముందుండి నడిపించినందుకు, మరియు ఆయన చేసిన మంచి పనులు సహాయ సహకారాలు గుర్తు చేసుకున్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఇతర రెడ్డి సేవాసమితి సభ్యులు, మరియు బంధువులు పాల్గొని రాయికల్ దామోదర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

# జోరుగా బిజెపిలోకి చేరిక..

- నర్సంపేట గడ్డపైన బిజెపి జెండా ఎగరవేద్దాం
- అసమర్థ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం
- డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 28:** చెన్నరావుపేట్ మండలం కేంద్రంలోని కాల్ నాయక్ తండ నుండి యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు అధ్వర్యంలో కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు గుగులోత్ నరేష్,బానోత్ రవి,బానోత్ రమేష్ బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారం బిజెపి దే అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని నర్సంపేట గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేద్దాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకేస విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ బిజెపి నాయకులు అబ్బరబోయిన రాజు, ప్రవీణ్,పార్టీ నాయకులు,యువ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడి చిత్తడే...

- ఎండాకాలం సమీపిస్తున్న కూడా తప్పని బురద పాట్లు
- తక్షణమే రోడ్డు వేయాలి అని డిమాండ్ చేసిన దస్రు నాయక్



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 28:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్నటువంటి ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు గుగులోత్ దస్రు నాయక్ మాట్లాడుతూ ఐదవ వార్డులో రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అంటూ వాపోయారు అధికారం వచ్చి సంవత్సర కాలం గడిచినా కూడా కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి మేలు జరగలేదు అన్నారు మా రోడ్డు కోసం మేమే బయటకి రావాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఉపయోగం లేదు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నమ్మి ప్రజలందరూ ఓట్లు వేశారు అన్నారు వారికి ఇచ్చే పథకాలు ఎలా ఉన్నా కూడా తాత్కాలిక ఉపశమనంగా కనీసం ప్రజలకు ఎల్లప్పుడు నిత్యవసరమైనటువంటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి అని కోరారు కాంగ్రెస్ పార్టీ అంటేనే మాట ఇస్తే తప్పని పార్టీ అన్నారు కొన్ని సమస్యల వల్ల చేయలేకపోయినా కచ్చితంగా రోడ్డు వస్తుంది ఏం ఆందోళన చెందాల్సిన పని లేదు అని బోడ అమృతండా వాసులకు తెలిపారు.

# 'జాస్మిన్ భాసిన్'తో డాబర్ ఓడోనిల్ సరికొత్త క్యాంపెయిన్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 28 :** డాబర్ ఇండియా లిమిటెడ్ యొక్క నెం.1 ఎయిర్ ఫ్రెషనింగ్ బ్రాండ్ ఓడోనిల్ కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించిందని డాబర్ ఇండియా లిమిటెడ్, హోమ్‌కేర్ మార్కెటింగ్ హెడ్ వైభవ్ రాఠీ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ సినీ తార, టాప్ మోడల్ జాస్మిన్ భాసిన్ భాగమైనా ఈ ప్రచారం దాని ప్రసిద్ధ ఉత్పత్తి 10 సంవత్సరాల టీవీసీని పునఃసృష్టించి, కొత్త సంవత్సరంలో పాత ప్రచారానికి సంబంధించిన మధుర మైన జ్ఞాపకాలను తిరిగి తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రకటనలో 'జాస్మిన్ భాసిన్' నటించి అలరించారు.

# ఏసీబీకి పట్టుబడిన డిప్యూటీ తాహాసిల్దార్



**తొలి అక్షరం/శంకరపట్నం,డిసెంబర్ -28:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లో తహసీల్దార్ ఆఫీస్ లో డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం ఎరడపల్లి గ్రామానికి చెందిన రైతు వద్ద నాలా కన్వెన్షన్ కోసం 6000 లంచం తీసుకుంటుండగా ఏసిపి అధికారులు పట్టుకున్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష...



**తొలి అక్షరం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ లో అయ్యప్ప స్వామి మండపం వద్ద అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి అయ్యప్ప స్వామి మాలధారులకు, భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ..అయ్యప్ప గురు స్వాములు,మండప నిర్వాహకులు ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మాజి ఎఎంసీ సాయిరి మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు చిలుక సతీష్, పలువురు కాంగ్రెస్ నాయకులు,గురుస్వాములు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్పు పోటీలు...



**తొలి అక్షరం/పెద్దపల్లి:** రాష్ట్రస్థాయి సీఎం కప్పు పోటీలకు డి 30 /12/2024, నుండి 2/01/2025 పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు కో కో ,స్త్రీ మరియు పురుషులకు రేపు వరంగల్లో రిపోర్ట్ చేయాలి. ఫుట్బాల్ హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, హైదరాబాదులో పురుషులు రిపోర్ట్ చేయాలి వీరికి మన పెద్దపల్లి జిల్లా తరఫున టీషర్ట్స్ మరియు బస్ పాస్ ఇవ్వడం జరుగుతుంది . పెద్దపల్లి క్రీడాకారులు మంచి ప్రదర్శన ఇచ్చి విజయం పొందాలని సూచించారు. ఈ కోకో టీమ్ వెంట కోచ్ ఇక్బాల్, ప్రణయ్, మధుకర్, శైలజ క్రీడాకారులు వెలుచున్నారు.

# రాంనగర్‌ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలనీ కలెక్టర్‌కి వినతిపత్రం

**తొలి అక్షరం/పెద్దపల్లి:** రాంనగర్ లో ఉన్నటువంటి ఇబ్బందుల కారణంగా రాంనగర్ ను గ్రామపంచాయితీ చేయాలనీ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన కుంట సదాలక్ష్మి –రాజయ్య రత్నపూర్ తాజామాజీ 9వ వార్డ్ సభ్యులు ఇవ్వడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రామపం చాయతీ ఏర్పాటుకు కృషి చేస్తాను అని చెప్పారు ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కుంట చక్రి గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాసిన్, మామిడి మోహన్, సమ్మెట శ్రీకాంత్, గూడెపు ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

